నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

ఆదివారం 21, సెప్టెంబర్ 2025 పేజీలు - 8



## హైకోర్టు జడ్జ్ జస్టిస్ బి.విజయసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

జ్యుడిషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనే నిమిత్తం నల్గొండ జిల్లాకు వచ్చిన హైకోర్టు జడ్జ్ జస్టిస్ బి .విజయసేనారెడ్డిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం కోర్టు ఆవరణలో ఉన్న అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్, హైకోర్టు జడ్జిలు చర్చించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం రెడ్డి, తహసిల్దార్ పరశురాం, తదితరులు ఉన్నారు.



## పిహెచ్‌సి డాక్టర్లు అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలు, హాస్టలను సందర్శించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్లగొండ, మేజర్‌న్యూస్ : ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తప్పని సరిగా వారి పరిధిలోని అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సి డాక్టర్లు ఆర్‌బిఎస్‌కే బృందాలతో కలిసి అంగన్వాడీలు, పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు వెళ్లిన సందర్భంగా మెరుగైన చికిత్స కోసం విద్యార్థులను పై ఆసుపత్రులకు రెఫరల్ చేయవలసి వస్తే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులకు పంపించాలని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలన్నింటిని రిజిస్టర్‌లో నిర్వహించాలని తెలిపారు. ఆర్‌బిఎస్‌కే బృందాలు విద్యార్థులకు నిర్వహించే ఆరోగ్య పరీక్షలలో భాగంగా ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ప్రొఫార్మాలు, నివేదికలలో అన్ని విషయాలు పొందుపరచాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వైరల్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిని నిరంతరం పరీక్షిస్తూ వారికి నయమయ్యే విధంగా చికిత్స అందించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వేములపల్లి కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కాగా ఆదివారం నుండి పాఠశాలలకు దసరా సెలవులు ఇచ్చినందున విద్యార్థులను తీసుకువెళ్లేందుకు వారి తల్లిదండ్రులు పాఠశాలకు రాగా, జిల్లా కలెక్టర్ విద్యార్థినిల తల్లిదండ్రులతో మాట్లాడారు. భోజనం, చదువు ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని ఎస్ఓకు సూచించారు. డాక్టర్ సుచరిత, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.

## మున్సిపాల్టీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు

### - మున్సిపల్ కమీషనర్ సిఎచ్.హన్మంత రెడ్డి





సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : రాష్ట్రములోనే అతి పెద్ద పండుగ బతుకమ్మ అని ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ మహిళలు బతుకమ్మ ఆడుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ సిఎచ్.హన్మంత రెడ్డి అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చెరువు కట్టపై, రైతు బజారు చౌరస్తా, శంకర్ విలాస్ నుండి కల్నల్ సంతోష్ బాబు విగ్రహాం వరకు, వివిధ వార్డులలో బతుకమ్మ ఆడు ప్రాంతాలలో స్టోన్ డస్ట్ పోసి లెవెలింగ్ చేయుట లైటింగ్ ఏర్పాటు చేయుడంతో పాటు చెర్వులలోకి జనాలు పోకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయుట జరుగుతుందన్నారు. సద్దుల చెర్వు లోపల గలమెట్లకు, రాజీవ్ చౌరస్తాలోని బతుకమ్మ విగ్రహానికి కలర్స్ వేయడంతో పాటు బతుకమ్మ నిమజ్జనానికి మహిళలు చెరువులోకి దిగకుండా మున్సిపల్ పారి శుధ్య, నీటి సరఫరా సిబ్బందిని నియమించుట జరుగుతుందన్నారు. వీరి పై పర్యవేక్షణ చేయుటకు గాను జవాన్లను సూపర్ వైజర్లుగా నియమించడము జరిగిందన్నారు. మహిళలు ఎవరు కూడా చెరువులోకి నేరుగా దిగవొద్దు అన్నారు.

## స్వామివారి సేవలో హైకోర్టు జడ్జి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శనివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న జస్టిస్ కె.శరత్ హైకోర్టు జడ్జి తెలంగాణ వీరికి వెంకట్రావ్ కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యములో దర్శన, వేదమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా అనంతరము ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, అధికారులు శ్రీ స్వామి వారి ప్రసాదం, ఫోటో అందజేశారు.

## అంగన్‌వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

వివరాలు 8లో

సూర్య www.suryaa.com



### సెప్టెంబర్ 23న మునుగోడులో

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సభను జయప్రదం చేయండి

### - ఎమ్మార్పీఎస్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ

### - సమస్యలపై పులిపలపుల గ్రామ కార్యదర్శికి వినతి పత్రం

మునుగోడు, మేజర్‌న్యూస్ : చేయూత పెన్షన్ దారుల హామీలను నెరవేర్చాలని ఈ నెల 23న మునుగోడులో స్థానిక నల్గొండ రోడ్డులోని పిఆర్ఆర్ గార్డెన్‌లో నిర్వహించే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సభను జయప్రదం చేయండి అని ఎమ్మార్పీఎస్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ మేడి శంకర్ మాదిగ కోరారు. శనివారం మండలంలోని పులిపలుపుల గ్రామం, గూడూపూరు గ్రామాలలో చేయూత పెన్షన్దారుల వికలాంగుల గ్రామ సమావేశాలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పందుల అంజయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాలలో మాట్లాడుతూ ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చేయూత పెన్షన్ దారులకు వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్‌లను మంజూరు చేయడమే లక్ష్యంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సభకు హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ సభకు నియోజకవర్గంలోని చేయూత పెన్షన్ దారలు వృద్ధులు, వితంతువులు, కదలలేని వికలాంగులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పులిపలుపుల గ్రామపంచాయతీ కార్యదర్శి చిత్రం రమేష్ కు పెన్షన్ దారులు వినతి అందజేశారు. ఈ సమావేశంలో చేయూత పెన్షన్ దారులు వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్‌లో 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' పై విద్యార్థులకు అవగాహన

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలోని సెయింట్ మేరీస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లోని ఏఐఎంఎల్ విభాగం ఆధ్వర్యంలో శనివారము'ఎమర్జింగ్ టెక్నాలజీస్'పై విద్యార్థులకు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో మూడో, నాలుగో సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ టెక్నాలజీలు ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉండటంతో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు ప్రాజెక్టుల్లో కొత్త టెక్నాలజీలను వినియోగించుకోవడం, కెరీర్ అవకాశాలను విస్తరించుకోవడం, పరిశ్రమ అవసరాలకు తగిన నైపుణ్యాలను అలవరుచుకోవడం వంటి విషయాల్లో విలువైన అవగాహన పొందారు. కళాశాల డైరెక్టర్ డా. శశి రాజశేఖర్, ప్రిన్సిపల్ డా. కె.కమలహాస్, ఏఐఎంఎల్ విభాగం అధిపతి డా.సంతోష్, అధ్యాపకులు, ముఖ్య అతిథులు ఈ వర్క్‌షాప్ విజయవంతంగా పూర్తికావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ "భవిష్యత్‌లో సాంకేతిక రంగంలో ఎదగాలంటే విద్యార్థులు ఎమర్జింగ్ టెక్నాలజీలపై పట్టుదలతో నేర్చుకోవాలన్నారు. ఈ తరహా వర్క్‌షాప్‌లు వారికి ఎంతో ఉపయోగకరం" అన్నారు. సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగం అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ముందు ధర్నా

మునగాల మేజర్ న్యూస్ : మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో రేపాల గ్రామపంచాయతీ ముందు ధర్నా శనివారం నిర్వహించి అట్టి ధర్నాను ఉద్దేశించి వీహెచ్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి సామాజిక కార్యకర్త పేరెల్లి బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2000 పెన్షన్ 4000 రూపాయలు ఇస్తానని, అలాగే 4000 పింఛన్ 6000 రూపాయలు చేస్తానని ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి 21నెలలు గడుస్తున్న పింఛన్ గురించి ప్రస్తావన తేవడం లేదు. అధికారంలో ఉన్న రేవంత్ గవర్నమెంటు తక్షణమే ఇచ్చిన వాగ్దానాన్ని అమలు పరచాలని, లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ నాయకులు మెరుగు బుజ్జి రాజు, సోమపొంగు లక్ష్మయ్య, దైద వెంకన్న, తుమ్మ సత్యమ్మ, పొనుగోటి రమణ, మోత్కూరి సావిత్రమ్మ, మాజీ సర్పంచ్ బెజవాడ కృష్ణయ్య, వృద్ధులు వితంతువులు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ టాప్ సైంటిస్ట్‌లలో విజ్ఞాన్స్ అధ్యాపకునికి చోటు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్‌ముఖి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన అధ్యాపకుడు వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్‌లలో చోటు సాధించారని విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుబ్బారావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని మెకానికల్ విభాగానికి చెందిన డాక్టర్ ఎండీ రహమాన్ వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్‌లలో నిలిచారని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వారు ఆగస్టు 2025 సంవత్సరం వరకు ఉన్న ఉత్తమ సైంటిస్ట్‌ల డేటాను తీసుకోవడంతో పాటు స్టాండర్డ్ సైన్స్ మేట్రిక్స్ క్లాసిఫికేషన్‌లో గల 44 సైంటిఫిక్ ఫీల్డ్స్, 174 సబ్ ఫీల్డ్స్‌ను పరిగణలోనికి తీసుకుని ఈ ఫలితాలను వెల్లడించారని తెలియజేసారు. అందులో భాగంగా డాక్టర్ ఎండీ రహమాన్ ప్రచురించిన రీసర్చ్ పేపర్లన్నింటిని కూడా పరిగణలోనికి తీసుకుని వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్‌లలో గుర్తించారని వెల్లడించారు. వీరితోపాటు వడ్లమూడి విజ్ఞాన్ క్యాంపస్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీకు చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కే.చంద్రశేఖర్, ఫార్మసీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, అడ్వాన్స్డ్ సీఎస్ఈ విభాగానికి చెందిన డాక్టర్ జోత్స్నాదేవి బోడపాటి, కెమికల్ విభానికి చెందిన ప్రొఫెసర్ టీ.సుబ్బయ్యలు వరల్డ్ టాప్ 2% సైంటిస్ట్‌లలో నిలిచారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రొఫెసర్‌లను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# రోడ్డు పై ప్రమాదకరంగా ఉన్న గుంటను పూడ్చిన యువకుడు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారి పై గుంట ఏర్పడి అత్యంత ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు చాలామంది ఆ గుంట వద్ద ప్రమాదం జరిగి ఇబ్బందులు పడడంతో చలించిన గ్రామానికి చెందిన యువకుడు సలీం ట్రాక్టర్‌తో మట్టిని తీసుకువచ్చి ఆ గుంటలో పోసి పూడ్చివేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చేశాడు. కాగా స్వచ్ఛందంగా గుంటను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చేసిన సలీం ను గ్రామస్తులు, ప్రయాణికులు అభినందించారు.

# కల్లుగీత కార్మిక సంఘం హాలియా మండల మహాసభను జయప్రదం చేయండి

### చౌగోని సీతారాములు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

హాలియా, మేజర్‌న్యూస్ : తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కాసాని సత్తయ్య గౌడ్ అధ్యక్షతన హాలియాలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగోని సీతారాములు, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేముల కొండ పుల్లయ్య మాట్లాడుతూ ఈనెల 25న హాలియాలో జరిగే మండల మహాసభకు గీత కార్మికులు, గౌడులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతివృత్తులలో నీ అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని ఈ వృత్తిలో ప్రమాదాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని వాటి నివారణకై ప్రతి గ్రామంలో అర్హులైన గీత కార్మికులకు సేఫ్టీ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి హాజరైన నూతన గ్రామ సొసైటీ అధ్యక్షులు అందరూ హాజరు కావాలని కోరుచున్నాను.

# బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం మాజీ మండల పార్టీ అధ్యక్షులు గజ్జేల చెన్నారెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్లో చికిత్స పొంది హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారన్న విషయాన్ని తెలుసుకొని వారిని పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో వీరి వెంబడి మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు, కామల్ల రాములు, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# పాల్వాయి గ్రామానికి చెందిన విద్యార్థికి ఎంబిబిఎస్ సీటు

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన అందుగుల కుమారస్వామికి వైద్య విద్యలో అవకాశం లభించింది. 2025-26 విద్యాసంవత్సరానికి నిర్వహించిన నీట్ పరీక్షలో 412 మార్కులు సాధించిన ఆయనకు నాగర్‌కర్నూల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్(బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్ అండ్ బ్యాచిలర్ ఆఫ్ సర్జరీ) సీటు కేటాయిస్తూ కళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, వరంగల్ ప్రొవిజనల్ అలాట్‌మెంట్ ఆర్డర్ జారీ చేసింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, గ్రామస్థులు, బంధువులు మిత్రులు కుమారస్వామికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మంచి వైద్యుడిగా నిలవాలని అభినందించారు.

# చేయూత పెన్షన్ దారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ముట్టడి

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మునగాల మండలం కలకోవ గ్రామంలో చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని శనివారం ముట్టడి చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ. ముఖ్యఅతిథిగావిచ్చేసి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వంఎన్నికలహామీలలో భాగంగా వికలాంగులకు 4000 రూపాయల పెన్షన్ నుండి 6000 రూపాయలు ఇస్తామని ఇతర చేయూత పింఛన్ దారులకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పెన్షన్ పెంచకపోవడం దారుణమని. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట నిలబెట్టుకొని పెన్షన్లు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వం కి చేయూత పెన్షన్ దారుల ఆగ్రహం ఏందో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ప్రభుత్వానికి రుచిచూయించడం చేయూత పెన్షన్ దారులు వెనుకాడబోరని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయూత పెన్షన్ దారుల సంఘంనాయకులు ఉప్పరి పిచ్చయ్య, పాతకోట్ల సందీప్, కుంబజడ వీరబాయి, బెల్లంకొండ భద్రమ్మ, గద్దల మంగమ్మ, మునగలేటి వెంకటయ్య, చిర్రా వెంకటయ్య, పాతకోట్ల గోపయ్య, రఘునాథం, పాతకోట్ల గురవయ్య, కొంపెల్లి ఎంకమ్మ,కుంభజడ కవలమ్మ, మునగలేటి సీతమ్మ, కందుకూరి నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు




దామరచర్ల, మేజర్‌న్యూస్ : ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీలో ఘనంగా బతుకమ్మ దసరా ఉత్సవాలు. పూలను పూజించే పండగ బతుకమ్మ. స్థానిక దామరచర్లలోని ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ లో స్వయంపాకల హరిత ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ దసరా ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాఠశాల డైరెక్టర్ ఖమ్మంపాటి శ్రీనయ్య హాజరైనారు. ఉత్సవాలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో జరిగే ఉత్సవాలు ఐక్యతకు చిహ్నంగా పేర్కొన్నారు. ప్రపంచంలో మరెక్కడ లేని విధంగా పూలను పూజించే పండగ బతుకమ్మ ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత బతుకమ్మ పండుగను రాష్ట్ర పండగ నిర్వహిస్తున్నారని, తీరకపోతే, వివిధ పేర్లతో నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో వివిధ నైవేద్యాలతో మహిళలు ఉత్సాహంగా వాడవాడల్లో బతుకమ్మను నిర్వహిస్తారని, బతుకమ్మ పండుగ విశిష్టతను తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థినిలు దసరా నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి యొక్క రూపాలలో వచ్చిన తీరు ప్రతి ఒక్కరిని ఆకర్షించింది. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వయంపాకల హరిత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సునీత, వనజ, అంజలి, శ్రీలత తేజశ్రీ, రమ్యలత, సోని, షాహీనీ, డేవిడ్, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

### – మద్రాస్ ఫిల్టర్ కాఫీ సీజ్

### – పలు హెూటళ్లకు భారీ జరిమానా

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో అనుమతులు లేని పలు హెూటళ్ళు, రెస్టారెంట్‌లపై మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. పట్టణంలోని ఈదులగూడెం బైపాస్ వద్ద ఉన్న విట్రోస్ మాల్, ఎస్ఎస్ఎస్ రెస్టారెంట్, మద్రాస్ కేఫ్, శ్రీకృష్ణ ఫ్యామిలీ రెస్టారెంట్, ఖలీల్ దాబా, కృష్ణపట్నం రెస్టారెంట్, దావత్ బిర్యానీ హబ్, నిర్మాణంలో ఉన్న చిల్ కేఫ్, టీ వనం తదితర షాపులను తనిఖీ చేశారు. తనిఖీలలో గడ్డకట్టిన, కుళ్ళి పోయిన చికెన్,పాడైపోయిన తినుబండారాలు దర్శనమిచ్చాయి. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని పలు హెూటళ్ళను అధికారులు సీజ్ చేశారు. పరిశుభ్రత పాటించని హెూటళ్ల కు జరిమానాలు విధించారు. మున్సిపాలిటీ అనుమతులు, లైసెన్సులు లేకుండానే వ్యాపారాలు కొనసాగిస్తున్నట్లు గుర్తించారు. నోటీసులు అందజేశారు. నిబంధనలు పాటించుకుంటే చర్యలు తప్పవంటూ కమిషనర్ జి. శ్రీనివాస్ హెచ్చరించాడు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టీపీఎస్ అంజయ్య, రెవెన్యూ అధికారి జ్ఞానేశ్వరి, ఆర్ఐ సాంబయ్య మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# నివాసం గల ఇంటికి లాడ్జి, కమర్షియల్ పర్మిషన్ ఎట్లా ఇస్తారు

### – చర్యలు తీసుకోవాలని రెడ్డి కాలనీవాసులు కమిషనర్‌కు వినతి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడలో అసలే ఇరుకు రోడ్లు, అందు లో సెట్ బ్యాక్ అస్సలు ఉండదు గృహ అవసరాల కోసం పర్మిషన్లు తీసు కొంటారు వాటి ప్లేస్‌లో కమర్షియల్ కాంప్లెక్స్‌గా మారుస్తూ బహుళ అంతస్తులు ఏర్పాటుచేసి వాటిని కిరాయికి ఇస్తారు. అసలే ఆ కాలనీలో రోడ్లు చిన్నవి గా ఉన్నప్పటికీ కనీసం పార్కింగ్ కూడా స్థలాన్ని వదలకుండా కట్టడాలు ఏర్పాటు చేయడం వల్ల వాహన దారులకు ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని రెడ్డి కాలనీ వాసులు పోరెడ్డి వెంకటరెడ్డి, అంకతి సత్యనారాయణ, ముత్యా రమేష్, వినయ్‌లు శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కరాచీ బేకరీ సందులో గల రెండో ఇల్లును కమర్షియల్‌గా మార్చి బ్యాంకు వారికి కిరాయికి ఇస్తూ, బౌహుల అంతస్తులు ఏర్పాటు చేసి లాడ్జి నిర్మాణం కోసం ఏర్పాట్లు పూర్తి చేశారని,దినికి అనుకొని చాలా ఇల్లు ఉన్నాయని, కనీసం పార్కింగ్ ప్లేస్ కూడా లేదని, ఈ లాడ్జి వినియోగంలోకి వస్తే ఈ గల్లీ 24 ఫీట్ల రోడ్డు ఉండడంతో నిత్యం రద్దీగా ఈ రోడ్డు గుండా వాహనాదారులు, రామాల యానికి వచ్చే భక్తులు, కాలనీవాసులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నివాస యోగ్యంగా ఉన్న ఇంటిని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వీధిలో నివాసం ఉంటున్న ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెయ్యాలని కోరారు.

# కొత్తగా తెచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో పట్టణ, మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమాన్ని తూట్లు పొడిచేందుకు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని ఆరోపించారు. ఆ కొత్త చట్టాల వల్ల కార్మికుల హక్కులు దూరమవుతాయని కార్మికులకు కనీస వేతనాలు అమలు కావని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తమ హక్కుల కోసం పోరాడే హక్కు కోల్పోతారని చెప్పారు. ఆ చట్టాలను వెంటనే రద్దుచేసి పాత చట్టాలను అమలు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ వర్తింపజేయాలని కోరారు. కేంద్రం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఆపదలో ఉన్న కార్మికులను సంఘం తరఫున ఆదుకోవాలని అన్నారు. ప్రతి కార్మికుడు సంఘంలో తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకోవాలని సూచించారు. అనంతరం పట్టణ కన్వీనర్ గా తిరుపతి రామ్మూర్తిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందించాలి

చిట్యాల, మేజర్‌న్యూస్ : ఉద్యోగ విరమణ చేసిన ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా గౌరవాధ్యక్షులు కుక్కుడాల గోవర్ధన్ అన్నారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి శనివారం ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సన్మానించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అంకితభావంతో తను పనిచేసిన పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలని, నాణ్యమైన గుణాత్మకమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందని రిటైర్మెంట్ అయిన మరుసటి రోజే తాత్కాలిక ఉపాధ్యాయులను గాని, విద్యా వాలంటీర్లను గాని నియమించినట్లయితే ప్రతి పాఠశాల అద్భుతమైన ఫలితాలు సాధిస్తుందని అన్నారు. గత సంవత్సరం రిటైర్ అయిన వారికి కూడా ఇంకా అనేక బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వెంటనే ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి నిధులను విడుదల చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బడుగు అరుణ, జిల్లా నాయకులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎన్.రజిత, జి.ఉజ్వల, పారిజాత, ఏ.మహేశ్వరి, బి.మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ఎంపిక

చిట్యాల, మేజర్‌న్యూస్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ 17 కబడ్డీ, అండర్ 14 వాలీబాల్ క్రీడలో చిట్యాల పట్టణానికి చెందిన ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 18,19 వ తేదీలలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు, ఎంపిక ప్రక్రియలో భాగంగా జరిగిన డివిజన్ స్థాయి పోటీలలో చిట్యాల మండలం కబడ్డీ, వాలీబాల్ జట్ల నుండి చేకూరి శ్రావ్య, సాయి ప్రణీత్, అన్వర్‌లు ప్రాతినిధ్యం వహించారు. పాఠశాలలో శ్రావ్య 10వ తరగతి, అన్వర్ 9వ, సాయి ప్రణీత్ 8వ తరగతి చదువుతున్నారు. భవిష్యత్తులో వీరు రాష్ట్ర స్థాయికి ప్రాతినిధ్యం వహించాలని కరస్పాండెంట్ పెద్ది నరేందర్ ఆకాక్షించారు. క్రీడాకారులను, వ్యాయామ ఉపాధ్యాయుడు లింగస్వామిలను శనివారం స్కూలు ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన అభినందించారు.

# చట్టాల పై అవగాహన పెంచుకోవాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో "మండల న్యాయ సేవా అధికార సంస్థ" ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ కోర్టు ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.డి. ఉమర్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గిరిజనుల హక్కులను తెలుపుతూ పలు న్యాయపరమైన సూచనలను, ఉచిత న్యాయపరమైన సలహాలను చేశారు. ఎదుటి వారి జీవితంలోకి ఎప్పుడు వెళ్ళవద్దని, మీ గురించి మాత్రమే మీరు ఆలోచించండి అని అన్నారు. మహిళలకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనా, ఇతర సమస్యలు ఉన్న న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన న్యాయాన్ని పొందవచ్చునని, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ల గురించి, ఫోక్స్ యాక్ట్ ల గురించి, లీగల్ సర్వీసెస్ యాక్ట్ నేను కాగితం గురించి సంపూర్ణంగా ఆయన వివరించారు. ట్రైబల్ ఏరియాలో జీ.వో. ఎం.ఎస్. నెంబర్ 57 ఆధారంగా గిరిజనులకు ప్రత్యేక కోడ్స్ ఉంటాయన్నారు. విద్యార్థులు కానీ, యువకులు కానీ అనవసర విషయాలలో కోర్టు మెట్లు ఎక్కవద్దని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళా చట్టాలు రక్షణ ఏ విధంగా కల్పిస్తాయో వివరించారు. కళాశాలలో విద్యార్థులు అమ్మాయిలను వేధించినట్లయితే కేసులవుతాయని, చదువు పట్లనే శ్రద్ధ పెట్టి సెలవుల్లో కూడా అధ్యయనం చేయాలని, మెరుగైన ఫలితాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆయన అన్నారు. మరో వక్త, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు అందరిలో విజ్ఞానాన్ని పెంచుతాయని, ఆవేశాన్ని అదుపులో పెట్టుకుంటే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, మహిళలకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే న్యాయ సేవా సంస్థను సంప్రదించినట్లయితే పరిష్కారం చూపిస్తారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి న్యాయ విజ్ఞాన సదస్సులు కళాశాలలో నిర్వహించడం వలన విద్యార్థులకు అవగాహనతో పాటు క్రమశిక్షణ ఏర్పడుతుందని, ఇలాంటి చైతన్య సదస్సు లను ఇక్కడ ఏర్పాటు చేసినందుకు సంతోషిస్తున్నామని అన్నారు. అనంతరం జడ్జి ఎం.డి. ఉమర్ విద్యార్థులకు ప్రశంశాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎడవెల్లి వెంకటేశ్వర్లు, వేముల వెంకటేశ్వర్లు మాలోత్ సైదా నాయక్, న్యాయవాదులు రామిశెట్టి రామకృష్ణ, గట్ల నరసింహారావు, హేమలత, దొడ్డ శ్రీధర్లతో పాటుగా మండల లీగల్ సర్వీస్ అథారిటీస్ మెంబర్స్ జి. మౌనిక, జి. శైలజ, జె.సైదమ్మ, ఎం.డి. మజహర్, దార. యేసోబులతో పాటుగా కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈపాస్ విధానాన్ని రద్దు చేయాలి

### రైతాంగానికి పూర్తిస్థాయిలో యూరియా పంపిణీ చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్

అర్వపల్లి, మేజర్‌న్యూస్ : ఈపాస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి రైతాంగానికి కావాల్సిన యూరియాని వెంటనే అందించాలని సిపిఎం అర్వపల్లి మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యం లో ఈపాస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జనగాం–సూర్యాపేట రహదారిపై భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాజిరెడ్డిగూడెం సొసైటీకి 880 బస్తాలు వస్తే అందులో కేవలం 200 లోపు యూరియా బస్తాలను ఈపాస్ విధానం వల్ల ఐదు నుండి పది నిమిషాల టైం పట్టడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది వందల ఎనభై బస్తాలను రైతాంగానికి ఇవ్వాల్సిన అధికారులు వాటిని రైతులకు పంపిణీ చేయకుండా నిల్వ ఉంచారని ఆరోపించారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏడి మరియు ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివారం సెలవు దినం కావడం మూలంగా హమాలీలు వచ్చే అవకాశం లేదన్నారు. యూరియా కోసం గత మూడు రోజులుగా రైతులు అక్కడే పడుకోని ఉంటే కొద్ది మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి కంటే ముందే జిల్లాలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణంపై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతులకు సరిపడా యూరియాను సరాఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. పంటకు అనువైన సమయంలో మందులు వేయకుండా సమయం దాటాక నెల 15 రోజులకు యూరియా వేస్తే రైతులకు ఏమి ఉపయోగం ఉంటుందని అన్నారు. యూరియాను పిఏసిఎస్‌ల ద్వారా కాకుండా ప్రైవేట్ దుకాణాల ద్వారా అమ్మకాలు జరుపుతున్నారని గోదాములలో యూరియా ఉన్నప్పటికి కృత్రిమ కొరత సృష్టించి రైతులకు దోపిడి చేసే విధానాలకు పాల్పడుతున్నారని అన్నారు. అర్హులైన రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చుట్టూ యూరియా కోసం రోజుల తరబడి తిరుగుతున్నారని సమయానికి యూరియాను అందించకనపోవడం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన, పట్టాదారు పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు సాగుకు అనుగుణంగా యూరియాను పంపిణీ చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రైతులను కలుపుకోని ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు శివ వెంకన్న, చెన్నపోయిన వీరయ్య, నాయకులు సుధాకర్, నరసయ్య, వెంకన్న, రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

### – సేవా పక్షం పట్టణ కన్వీనర్ ఆలె చిరంజీవి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ : విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సేవా పక్షం పట్టణ కన్వీనర్ ఆలె చిరంజీవి అన్నారు. ప్రధాని మోదీ జన్మదిన పురస్కరించుకోని సేవా పక్షంలో భాగంగా శుక్రవారం మహిళా మోర్చ ఆద్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన, వ్యాసరచన పోటీలలో గెలుపోందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పట్టణ పరిధి తంగడపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సేవా పక్షంలో భాగంగా విద్యార్థులకు ఊదరి విజయలక్ష్మి– శంకర్ సహకారంతో బహుమతులను సేవా పక్షం పట్టణ కన్వీనర్ ఆలె చిరంజీవి చేతుల మీదగా అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి తోకల సాయి కుమార్, ఉపాధ్యక్షులు గుండెబోయిన వేణుయాదవ్, సీనియర్ నాయకులు బత్తుల జనార్ధన్, చీకూరి ప్రభాకర్, వెంకటేష్, ప్రధానోపద్యాయురాలు భార్గవి అధ్యపక బృందం తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరు కలిసి బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ సాంస్కృతిక సొబగుల ప్రతీక బతుకమ్మ అని, ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనమని ప్రిన్సిపాల్ కొర్ర శిరీష తెలిపారు. ఆటపాటలతో బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొర్ర శిరీష, అజ్మీర కోటేష్ నాయక్, లాలునాయక్, ఆంజనేయులు, గణేష్, చందు, రాజ్యలత, రెహన బేగం, శ్రీనునాయక్, శంకరయ్య, రఘు, విజయవాణి, పరమేశ్వరి మధులత, సునిత, పరమేష్, శేఖర్, శ్రావణ్ కుమార్, రామ్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**నాంపల్లి :** నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విద్యా సంస్థలో శనివారం





ముందస్తు బతుకమ్మ సంబరాలు సంస్థ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడినారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు రంగురంగుల బతుకమ్మలను తీర్చి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్, డైరెక్టర్లు కర్ణాటక నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సామల వెంకటేశ్వర్లు, రాజేశ్వరి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**మునుగోడు :** మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో శనివారం ముందస్తు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మను ఆడుతూ పాటలతో ఆనందోత్సాహాలతో వేడుకలను జరిపారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను అందంగా తయారు చేసి దేవతారాధన చేసి, సందడి చేశారు. బతుకమ్మ పాటలతో పాఠశాలలో పని చేస్తున్న సిబ్బంది, చిన్నారులు, ఈ వేడుకలలో పాల్గొని సంప్రదాయ సాంస్కృతిక వైభవాన్ని చాటారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఈ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.




**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి




టాలెంట్ స్కూల్లో శనివారము బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల పువ్వులను తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను చేసి ఆటపాటలతో కోలాటాలతో ఉత్సాహంగా బతుకమ్మ పాటలను పాడుతూ ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు, డైరెక్టర్ వంగూరి స్వాతి, ప్రిన్సిపాల్ విశ్వనాథం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా ఆయా స్కూల్లో బతుకమ్మ సంబరాలను



ఘనంగా నిర్వహించారు. మాల్ ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్ డైరెక్టర్ కాజ నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం ప్రధాన అతిథిలుగా హాజరై విద్యార్థినులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ పాటలు పాడారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఆడిపాడి నవరాత్రి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. సాంప్రదాయ వేషధారణలో పాల్గొన్న చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయత, సంప్రదా యాలను ప్రతిబింబించే పండుగ. విద్యార్థులు చిన్నప్పటి నుంచే సంస్కృతిని, సంప్ర దాయాలను తెలుసుకోవాలి" అని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదం డ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా చింతపల్లి మండల వ్యాప్తంగా స్కూళ్లలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంలోని మాతృశ్రీ స్కూల్, ప్రిన్సిపాల్ అంజన్ గౌడ్, నాగార్జున స్కూల్, పులి రాజ్ గౌడ్, కురుమేడు నవోదయ స్కూల్, జంగయ్య గౌడ్, శాంతినికేతన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, బ్లూమ్ చిల్డ్రన్ స్కూల్. ప్రిన్సిపాల్ మన్సూర్ ఖాన్, ప్రిన్సిపాల్ మన్సూర్ ఖాన్, మాల్ ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్, సెంటు మైకేల్ స్కూల్, ఆయా స్కూల్లో ఆవరణలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. శాంతినికేతన్ ప్రిన్సిపాల్. శ్రీనివాస్, సెండ్ మైఖేల్ స్కూల్ ప్రిన్సిపాల్ శేఖర్ గౌడ్, జాంగిర్ ఉన్నారు.



**నూతనకల్ :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ అన్నారు. శనివారం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పువ్వులను కోసుకొచ్చి విద్యార్థినీ విద్యార్థులచే బతుకమ్మలను పేర్చి గౌరీమాతను నెలకొల్పి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరస్పాండెంట్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు భక్తి భావాన్ని పెంపొందించడం కోసమే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న, ముగుళ్ళ వెంకటనారాయణ, మహమ్మద్ మతిన్, ముగుళ్ల మధుసూదన్, నల్లగొండ వెంకట్, రమేష్, సౌమ్య, ప్రియాంక, రాజేశ్వరి, నవ్య, సునీత, యాస్మిన్, హేమలత, ప్రియాంక, పావని, స్వప్న, శృతి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండలంలోని లిటిల్ చాంపియన్స్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు శనివారం ఘనం గా నిర్వహించారు. విద్యార్థినిలు బతుకమ్మలు పేర్చి పాఠశాల ఆవరణంలో ఆడి పాడా రు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఆడ బిడ్డల ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల నిల యమని అన్నారు. పాఠశాలలో ఈ రోజు ముందస్తుగా ఈ సంబరాలు చేయడం, ఈ పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిసేలా ఘనంగా జరుపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న, కడారి స్వామి ఉపాధ్యా యులు బండారు ఉపేందర్, నవీన్, నరేష్, పిల్లి పరిమళ, చంద్రకళ, రమాదేవి జిన్ని, సుబ్బి, దివ్య, అఖిల, హసీనా, సోనాలి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

**గౌతమ్ స్కూలో :** గుర్రంపోడ్ మండలంలోని గౌతమ్ స్కూలో శనివారం బతుకమ్మ



సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న చైర్మన్ నింబారి రమేష్ రెడ్డి, కరస్పాండెంట్ శిరీష రెడ్డి, ప్రిన్సిఫల్ సంజీవ, పాల్గొనడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్రెడ్డి, వెంకట్రెడ్డి, నాగరాజు, యాదగిరి, పవన్, లోకేశ్, సిసింద్రి, రేణుక, యమున, నీలిను, గాయిత్రి తదితరులు, ఉపాధ్యాయులు, విద్యార్థులందరు పాల్గోనడం జరిగింది.

**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పలు పాఠశాలలలో శనివారం



ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయి చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు బతుకమ్మ, దసరా సంబరాలను నిర్వహించారు. ముఖ్యంగా ఐదు అడుగుల బతుకమ్మ, అంగన్ వాడి టీచర్లు తయారుచేసిన కూరగాయల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి, సీఐ వెంకటేశ్వర్లు, సిడిపిఓ జ్యోత్స్న, పాఠశాల ప్రిన్సిపాల్ బి రవీందర్ రెడ్డి, కరస్పాండెంట్ బి.కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



**మునగాల :** మునగాల మండల పరిధిలోనిలోని ఆకుపాముల గ్రామంలో మాంటిసోరి ప్రైమ్ స్కూల్లో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ ఆకారాలలో పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలను ప్రదర్శించారు. ఈ నృత్యాలు సూపర్లను ఆకర్షితు లను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఉల్లాసానికి క్రీడా నైపుణ్యానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దూరం చేస్తాయి అన్న ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

# తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు

## శాసనమండలి చైర్మన్, గుత్తా సుఖేందర్ రెడ్డి



నలగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : తీరొక్క పూలతో ప్రకృతిని దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్రఅడబిడ్డలందరికి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని ఆయన అన్నారు. ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగని ఆయన తెలిపారు. ఈ తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటపాటలతో, ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, ప్రజల జీవితాల్లో బతుకమ్మ పండుగ వెలుగులు నింపాలని ఆయన పేర్కొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రంలో పోషణమాసం కార్యక్రమం

చింతలపాలెం,మేజర్‌న్యూస్‌ః మండలంలోని ఎర్రకుంటతండాలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణమాస కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరిత గర్భిణీలు,బాలింతలు, పిల్లలకు పోషకార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంక్‌పుడ్ వలన కలిగే ఆరోగ్య సమస్యలు, ముర్రుపాలు, అనుబంధ పోషక ఆహారం అవసరంపై వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగమణి, వినయ్, ఏఎన్ం కళ్యాణి, అంగన్‌వాడి టీచర్, ఆశా కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అవినీతి పరులకు అందలం..!

### - అవినీతి పరులు అంటూ సబ్ డివిజన్‌లు చేంజ్

### - మూడు నాలుగు వారాలకే నీతి పరులంటూ యధావిధి స్థానంలో విధులు

### - ముక్కున వేలేసుకుంటున్న పోలీసులు, ప్రజలు - ఒక్క నెలలోనే 80కి పైగా డివోలు

సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : సూర్యాపేట సబ్ డివిజన్‌లో పని చేస్తున్న ఓ హెడ్ కానిస్టేబుల్‌ను ఐదేళ్లు పూర్తి కాకముందే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని కోదాడ సబ్ డివిజన్‌లోని కోదాడ సర్కిల్‌కు బదిలీ చేశారు. సరిగ్గా రెండు వారాలు కూడా గడవక ముందే తిరిగి ఎక్కడైతే పనిచేశాడో అదే చోటుకు అటాచ్ మెంట్ చేస్తూ ఉత్తర్వులుజారీ చేశారు. "ఇటీవల కాలంలో సూర్యాపేట సర్కిల్‌లో పనిచేస్తున్న ఓ హెడ్ కానిస్టేబుల్‌ను అవినీతికి పాల్పడుతూ అధికారులకు కొరకరాని కొయ్య గా మారారన్న ఆరోపణలతో నాగారం సర్కిల్‌కు బదిలీ చేశారు. అయితే ఇదంతా మంచిగానే ఉన్నప్పటికీ సీన్ కట్ చేసి చుస్తే మరో మూడు వారాల్లోనే అదే వ్యక్తికి స్పెషల్ బ్రాంచిలో కీలక బాధ్యతలు అప్పగించారు. " సూర్యాపేట జిల్లా ఎస్పీగా నర్సింహా బాధ్యతలు చేపట్టిన కొద్దీ రోజుల్లోనే ఐదేళ్లు పూర్తి చేసుకున్న హొంగార్డు నుంచి మొదలుకుని కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ ఏఎస్ఐల వరకు జిల్లాలో ఆయా పోలీస్ స్టేషన్‌లకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గతంలో జరిగిన బదిలీల్లో ఐదేళ్లు కూడా పూర్తి కాక ముందే చాలా వరకు ఇష్టనుసారంగా బదిలీలు చేశారన్న ఆరోపణలు జోరుగా సాగుతున్నాయి. ఇంకొంత మంది అయితే రెండేళ్లు కూడా పూర్తి చేసుకోలేదు. ఏదీ ఏమైనా ఉద్యోగులకు బదిలీలు సహజం కానీ జిల్లా లో విచిత్రం ఏంటి అంటే అవినీతి చేసే వాళ్ళను నీతి పరలుగా నీతిగా విధులు నిర్వహించే వారిని అవినీతి పరులుగా ముద్ర వేయడమే జీర్ణించుకోలేని దుస్థితి నెలకొందని కొందరు బహాటంగా వాపోతున్నారు. ఇంకా కొంత మంది నీకావాలని ఐజి కార్యాలయానికి అటాచ్ చేయించినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి.

***ఏళ్ల తరబడి తిష్ట***

అయితే ముందుగా ఏళ్ల తరబడి తిష్ట వేసి ఉన్న వాళ్ళకి స్థాన చలనము కల్పించ్చారు. మళ్ళీ మూడు నాలుగు రోజులకే తిరిగి ఏదేనిమిదేళ్లు పూర్తి చేసుకున్న వారికి సైతం యధావిధిగా అదే స్థానంలోకి మారుస్తూ బదిలీ చేశారు. వారిపై ఇప్పటికే అనేక ఆరోపణలు ఉన్నాయి. అయినా వాటిని పక్కన పెట్టి పోస్టింగ్‌లు ఇవ్వడం పై సామాన్యులు కూడా ముక్కున వేలేసుకునే పరిస్థితి దాపూరించింది. కొంత మందికి రాజకీయ ప్రతినిధులు చెబితే కూడా పోస్టింగ్‌లు ఇచ్చినట్లు విమర్శలు వెళ్ళివెత్తుతున్నాయి

***80కి పైగా డివోలు***

జిల్లాలో పని చేస్తున్న పోలీస్ సిబ్బందిని ఇటీవల ఎస్పీ బదిలీ చేశారు. అయితే ముందుగా 62 డివోలు తీశారు. అందులో కుడా కొంత మంది లంచ గోండులు ఉన్నారని సర్కిళ్ళు చేంజ్ చేశారు. అంతటితో ఆగకుండా మరోమారు పది మందిని బదిలీ చేశారు. వీరిలో కొంత మంది ఏళ్ల తరబడి ఉన్నారని మరికొంత మంది అవినీతి పరులు ఉన్నారంటూ బదిలీలు చేపట్టారు. ఇంత వరకు బాగానే ఉంది. తిరిగి జిల్లా పోలీస్ బాస్ కు ఒక్కసారిగా వారిలో చాలా మంది పై ప్రేమ పుట్టు కోచ్చింది. వెంటనే వారిని పిలవకుండానే ఏకంగా కోరుకున్న చోట కొందరికి గతంలో పనిచేసిన చోట మరి కొందరికి బదిలీలు చేశారు. ఏదీ ఏమైనా గతంలో ఎన్నడూ లేని విదంగా ఇలా బదిలీలు చేస్తూ పోలీస్ శాఖ పరువును బజారు కీడవాడంతో పోలీసుల్లో బాస్ పై ఉన్న నమ్మకం సన్నగిల్లిపోయిందనే చర్చ జోరుగా ప్రచారం సాగుతుంది ఇదే విషయమై ఎస్పీని వివరణ కోరగా అలాంటి బదిలీలు ఏమి చేయలేదని తెలిపారు.

### భూ భారతి చట్టం ద్వారా దీర్ఘకాలిక

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### - ఎంజాయ్ మెంట్ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - సర్వేకు వచ్చిన రెవెన్యూ సిబ్బందికి రైతులు సహకరించాలి- మండల తహసిల్దార్ శ్రీనివాసరావు





నూతనకల్, మేజర్‌న్యూస్ : భూ భారతి చట్టం 2025 ద్వారా దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం కోసం సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజ్ చేసి అర్హులైన రైతులకు పాస్ పుస్తకాలు జారీ చేయనున్నట్లు మండల తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 12 అక్టోబర్ 2020 నుండి 10 నవంబర్ 2020 తారీకు వరకు ఆన్లైన్లో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ భూ భారతి చట్టం 2025 ద్వారా రెగ్యులరైజ్ చేసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని దానిలో భాగంగానే సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజ్ చేసి అర్హులైన రైతులకు పాస్ పుస్తకాలు అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 22 నుండి క్షేత్రస్థాయిలో సర్వేను నిర్వహిస్తున్నట్లు దీనికిగాను తహసిల్దార్ కార్యాలయ సిబ్బందిని ఆరు గ్రూపులుగా విభజించడం జరిగిందని, వారు నూతనకల్, మద్దిరాల మండలాలకు చెందిన రైతుల భూములను సర్వే చేయడానికి రావడం జరుగుతుందని, వచ్చిన రెవిన్యూ సిబ్బందికి రైతులు సహకరించాలని వారు కోరారు. దీనితో పాటుగా మండలంలో దీర్ఘకాలిక భూ సమస్య దేశముఖ్ జెన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి పెద్ద పట్టేదారు భూములను చాలామంది రైతులు కొనుగోలు చేయడం జరిగిందని, అది సీలింగ్ భూ పరిమితి చట్టం కంటే ముందు కొనుగోలు చేయడం జరిగిందని, ఆ భూములను కూడా కొనుగోలు చేసిన రైతులందరికీ సాదా బైనమా ద్వారా రెగ్యులరైజ్ చేసి పాస్ పుస్తకాలు అందజేసే అవకాశం ఉన్నందున వారి భూములను కూడా సర్వే నిర్వహించడం జరుగుతుందని, దాదాపు 2000 ఎకరాల భూమిని రైతులు కొనుగోలు చేయడం జరిగిందని, కావున నూతనకల్ మండలంలో 1500 ఎకరాలు రైతులు కొనుగోలు చేయగా, మద్దిరాల మండలంలో 500 ఎకరాల భూమిని రైతులు కొనుగోలు చేయడం జరిగిందని, ఆ భూమిని సర్వే చేయడం జరుగుతుందని రైతులంతా సర్వేకు సహకరించాలని తహసిల్దార్ కోరారు. ఈ సర్వే సోమవారంమండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామం నుండి ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు. సర్వేకు వచ్చిన సిబ్బందికి రైతులంతా తమకు కలిగిన భూమి హద్దులను సరిగ్గా చూపించడంతోపాటు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తహసిల్దార్ దృష్టికి తీసుకురావాలని, మధ్యవర్తులను నమ్మి ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ సూచనలు పాటించాలి

### - జిల్లా కమిటీ ఉపధ్యాక్షులు శాగ చంద్రశేకర్ రెడ్డి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ ః ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన స్వచ్ఛభారత్ సూచనలు అమలు చేసి దేశాన్ని ఆత్మగౌరవంగా బతికేలా చేయాలని భాజపా జిల్లా కమిటీ ఉపధ్యాక్షులు శాగ చంద్రశేకర్ రెడ్డి ప్రజలను కోరారు. సేవా పక్షంలో పిలుపు మేరకు శనివారం మండల పరిధి దేవలమ్మ నాగరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణంలో స్వచ్ఛభారత్ చేసి మొక్కలు నాటారు. మహిళా మోర్చ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆత్మ నిర్భర భారత్ వికసిత భారత్ అంశాలపై చిత్రలేఖనం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ అధ్యక్షులు కైరంకోండ అశోక్, మండల విద్యాధికారి గురువారావు, మాజీ నియోజక వర్గ కన్వినర్ దూడల భిక్షం, సేవా పక్షం మండల కన్వినర్ ఉడుగు యాదయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్, కట్ట కృష్ణ, పాలకూర్ల జంగయ్య, బత్తుల జంగయ్య పార్టీ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు, పబ్బతి శేఖర్, బాలరత్నం, శ్రీనివాస చారి, మహిళా మోర్చ జిల్లా నాయకురాలు నూనె మాధవి, నూనె సహదేవ్, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి దిండు భాస్కర్ అల్మాసిపేట గౌతమ్, బి మహేందర్ రెడ్డి, రవిదర్, రఘురాం, సత్యనారయణ, నామని నరేష్, శరత్ సాయి, రాజేష్ తదితరులు పాల్గోన్నారు.



# గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నా

దామరచర్ల, మేజర్‌న్యూస్ : మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చలో గ్రామపంచాయతీ కార్యాలయం పిలుపులో భాగంగా నల్గొండ జిల్లా దామరచర్ల మండలం దామారచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు విహెచ్‌పిఎస్, ఎమ్మార్పీఎస్ చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో ధర్నాను నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే వికలాంగులకు రూ.6000 రూపాయలు పెంచాలని అలాగే వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికుల పెన్షన్లు రూ.4000 పెంచాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకొని ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ధర్నా అంతరం గ్రామపంచాయతీ కార్యాలయం కార్యదర్శికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సందాల శంభయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, దామరచర్ల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్దల సత్యం మాదిగ, మండల ఇంచార్జ్ బంకాపురం గ్రామ శాఖ అధ్యక్షులు పందుల శ్రీనివాస్, విహెచ్‌పిఎస్ గణపురం శివ నాయడు, బైరం శ్యారి లక్ష్మి ఎమ్మార్పీఎస్ నాయకులు సందాల నవీన్, వెంకటేష్, రవి మార్కు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం ఉత్సవాలు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని రాంరెడ్డిపల్లి, బండకిందితండా అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 17వ తారీకు నుండి అక్టోబర్ 16 వ తారీకు వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లలలో లావు (ఒబేసిటీ ) ఎక్కువ బరువును తగ్గించే ఆహారంపై అవగాహన కల్పించడం స్థానిక వంటకాలను ప్రోత్సహించడం పిల్లలకు 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ యశోద, శ్రీలత, హెల్త్ స్టాప్, అంగన్వాడీ టీచర్లు శారద,అరుణ, భారతమ్మ అంగన్వాడి ఆయా ఆశ తల్లులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి కబడ్డీ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పి.అనూష బిందు శ్రీ

వలిగొండ, మేజర్‌న్యూస్ : శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన 69వ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి పాఠశాల కబడ్డీ క్రీడలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టేకులసోమారం గ్రామానికి చెందిన పి.అనూష, బి.సింధు శ్రీ అత్యుత్తమ నైపుణ్యాన్ని కనబరిచి జోనల్ స్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎక్కలదేవి మల్లేశం తెలిపారు. జోనల్ స్థాయి కబడ్డీ క్రీడలకు ఎంపికైన విద్యార్థులను వలిగొండ మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ టేకులసోమారం ప్రధానోపాధ్యాయురాలు ఐ.కనకదుర్గ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ గ్రామ పెద్దలు, యువకులు, ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

### ఉద్యమకారుల యాత్రకు

# స్వాగతం పలికిన ఉద్యమకారుల ఫోరం నాయకులు

వలిగొండ, మేజర్‌న్యూస్ : ఉద్యమకారులకు ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 584 మండలాల చైతన్య యాత్ర శనివారం భువనగిరికి చేరుకున్న సందర్భంగా వారికి ఉద్యమకారుల ఫోరం నాయకులు భువనగిరికి తరలివెల్లి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, యాదాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, గంధ మల్ల బాలయ్య, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, గౌరవ సలహాదారులు బత్తిని సహదేవ్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి, కళాకారుల విభాగం అధ్యక్షుడు మల్ల వెంకటేశం, కన్నెకంటి శ్రీనివాస్ చారి,కొండూరు సత్తయ్య, కదిరేణి స్వామి, దండ మల్లికార్జున్, పల్లెర్ల రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గ కేంద్రంలో పర్యటించనున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### – పలు అభివృద్ధి పనులను పరిశీలించనున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పర్యటనలో భాగంగా మొదటగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాలల్లో జరుగుతున్న భవన నిర్మాణ పనులు, రామస్వామిగట్టు వద్ద మోడల్ కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు,ఐటిఐ కళాశాల పనులను మంత్రి పరిశీలించనున్నారు.ఎంపిడివో కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు, వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేయనున్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించిన ఫించన్‌దారులు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో శనివారం చేయూత ఫించన్‌దారుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు యడవల్లి అరుణ్‌మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫించన్‌లను పెంచుతామని ఫించన్‌దారులకు మాట ఇచ్చి 20 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంచకపోవడం అన్యాయమ న్నారు.ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఫించన్‌దారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోని ఫించన్‌లను పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆయన చేయూత ఫించన్‌దారులతో కలసి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందచేశారు.కార్యక్రమంలో గజగంటి రాము, యడవల్లి బజార్,చిలక సైదులు, కొత్తపల్లి రాములు, సైదులు,కందుల సైదులు, సాయిలు, అంజమ్మ,కలమ్మ,పిచ్చమ్మ, బుచ్చాలు పాల్గొన్నారు.

# వ్యవసాయశాఖకు కార్యాలయం కరువు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః దేశానికి వెన్నెముక అయిన రైతు ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యవసాయశాఖ మండల కార్యాలయానికి నోచుకో లేని దుస్థితి నేరేడుచర్ల మండల పరిస్థితి. రెండు దశాబ్ధాలకు పైనే అద్దె భవనాల నుంచి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోని ఖాళీగా ఉన్న ఒక భవనంలో కొనసాగుతున్నప్పటికి కనీసం సిబ్బందికి సరైన వసతి సౌకర్యాలు లేక వర్షాలకు కురుస్తూ, తలుపులు,కిటికీలకు చెదలు పట్టి ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉన్నప్పటికి సొంత కార్యాలయం ఏర్పాటు చేయడంలో వ్యవసాయశాఖ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. గత ప్రభుత్వం రైతులకు గ్రామాలు క్లస్టర్‌లుగా ఏర్పాటు చేసి రైతు వేదికలు ఏర్పాటు చేసినప్పటికి మండల వ్యవ సాయ కార్యాలయం మాత్రం అధ్వానస్థితిలోనే కొనసాగుతూ వస్తోంది. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హౌసింగ్ శాఖ మోడల్ హౌస్‌ల నిర్మాణం పేరుతో ప్రతి మండలంలో ఒక కార్యాలయాన్ని నిర్మించి కార్యకలాపాలు కొనసాగించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం గృహ నిర్మాణశాఖ పూర్తిగా నిర్వర్యం అయిపోగా ప్రస్తుతం ఆ కార్యాలయం నిరుపయోగంగా ఉండగా, ప్రస్తుత ప్రభుత్వంలో మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతున్న పరిస్థితుల్లో ప్రతి మండలానికి ఒక మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపడుతుండగా దాన్ని కూడా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోనే నిర్మిస్తున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణం చేపట్టిన హౌసింగ్‌శాఖ నిర్మించిన మోడల్ ఇల్లు వ్యవసాయశాఖ మండల కార్యాలయానికి కేటాయిస్తే ఇటు అధికారులకు, వ్యవసాయ కార్యాలయానికి వచ్చే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని రైతు ప్రతినిధులు తెలియజేస్తున్నారు. జిల్లా యంత్రాంగం ఆదిశగా నిరుపయోగంగా ఉన్న భవనాల్లోకి మండల వ్యవసాయ అధికార కార్యాలయాన్ని మార్చితే ప్రభుత్వం కొత్తగా నిర్మాణం చేపట్టే అవసరం ఉండదు. మండల వ్యవసాయ కార్యాలయంలో ఉన్న దస్త్రాలు,ఇతర సామాగ్రికి రక్షణ కల్పించే అవకాశం చేకూరుతుంది.

# ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల పాలాభిషేకం

అడవిదేవులపల్లి,మేజర్‌న్యూస్ః నియోజకవ ర్గ రైతుల అవసరాలను గుర్తించి లక్ష మంది రైతులకు ఉచిత యూరియాను అందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి రెండు కోట్ల తన సొంత నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే చేయని త్యాగాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేశారని అన్నారు. నేటి సమాజంలో హంగు ఆర్భాటాలతో నిర్వహించే వివాహ విందులు కానీ, ఎమ్మెల్యే తన కుమారుడి వివాహం జరిగే అట్టి కార్యక్రమాన్ని రద్దు చేసుకుని రైతులను అవసరాలను గుర్తించడం హర్షణీయమన్నారు.కార్యక్రమంలో బండి నాగేశ్వరరావు, లాలునాయక్, హనుమంతు, గుండాశ్రీను, చిరంజీవి, లచ్చు, వీరాంజనేయులు, హరీష్, మల్లి,కోటేశ్వరరావు, కాశయ్య,శ్రీను, రామాంజీ, పిల్లి శ్రీను పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే గొప్పనేత ప్రధాని నరేంద్రమోడీ

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ప్రపంచంలోనే గొప్పనేత, ప్రపంచానికి ఆదర్శమైన వ్యక్తి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ అని బిజెపి పట్టణ అధ్యక్షులు కొండా హరీష్‌గౌడ్ అన్నారు. శనివారం ప్రధాని మోడీ 75వ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశంలో చాలా మంది రక్తం అందక తమ ప్రాణాలను కోల్పోతున్నారని మనమిచ్చే ఈ రక్తమే ఎంతోమంది ప్రాణాలను నిలబెడుతు ందన్నారు.రక్తదానం చేసిన రక్తదాతలకు ఆయన కృజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో హాస్పటల్ సూపరిండెంట్ ప్రవీణ్‌కుమార్, ఆర్‌ఎస్‌ఎస్ జిలా సంఘచాలక్ అంకతి అప్పయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, ఉమామహేశ్వర రావు, జనిగల శ్రీనివాస్, దుండిగల ఎల్లయ్య, మైలారిశెట్టి నాగేశ్వరరావు, వంగవీటి శ్రీనివాస్,జల్లా జనార్ధన్, చిలుకూరి శ్రీనివాస్, కుక్కడపు వెంకటేశ్వర్లు, తుమ్మ శ్రీనివాస్, కల్లూరి నితిన్, హాస్పటల్ సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు, రక్తదాతలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ స్టడి మెటీరియల్ అందచేత

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః స్థానిక లయన్స్‌క్లబ్ సభ్యులు,రిటైర్డ్ హెచ్‌ఎం కొప్పుల రంగారెడ్డి సౌజన్యంతో రూ. 5వేలు విలువగల ఎన్‌ఎంఎంఎస్ స్టడి మెటీరియల్‌ను పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిఏటా 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ ప్రతిభ పరీక్ష నిర్వహించి అర్హత సాధించిన విద్యార్థులకు 9 తరగతి నుండి 10 తరగతి వరకు సంవత్సరానికి రూ.12వేలు చొపుపన, నాలుగు సంవత్సరాలలో రూ.48వేలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని, ఇట్టి ఉపకార వేతనాన్ని ప్రభుత్వ పాఠశాలల 8వ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా ప్రోత్సహిస్తూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి అందించడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో సరికొప్పుల నాగేశ్వరరావు, జిలకర రామస్వామి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆడపడుచుల ఉత్సవం ప్రకృతి ప్రేమకు పూలహారం

### – గ్రీన్ గ్రోవ్ విద్యాసంస్థల చైర్మన్ బండి వీణ–అనిల్ కుమార్ రెడ్డి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ ః తెలంగాణ ఆడపడుచుల ఉత్సవం ప్రకృతి ప్రేమకు పూలహారం బతుకమ్మని గ్రీన్ గ్రోవ్ విద్యాసంస్థల చైర్మన్ బండి వీణ–అనిల్ కుమార్ రెడ్డి పేర్కోన్నారు. చౌటుప్పల పట్టణంలోని విద్యానగర్ గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. అధ్యాపకులు విద్యార్థినులు సాంప్రదాయ దుస్తువులు ధరించి బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. విద్యార్థులు సీతా, రామ, లక్ష్మణ, ఆంజనేయ వేషదారణలో రావణ దహన నృత్య రూపకం ప్రదర్శించారు. నవ దుర్గ అమ్మవారుల వేషదారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముందస్తు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యపక బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గోన్నారు.

# బతుకమ్మ సంబరాలు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని సర్వారం ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు వివిధ రకాల పూలను తీసుకవచ్చి అలంకరించి బతుకమ్మలతో సందడి చేశారు. ఉత్తమ పాఠశాలగా ఎన్నికైన పాఠశాల ఉపాధ్యాయులను మాజీ సర్పంచ్ సామల వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి బారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సన్మానించాను. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజారావు, గోవిందు, సైదులు,మల్లారెడ్డి,వెంకటేశ్వర్లు,సత్యమారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ ః** నేటి నుండి ప్రారంభం కానున్న బతుకమ్మ సంబరాల్లో



భాగంగా మున్సిపాలిటి పరిధిలోని 3వ వార్డులో బతుకమ్మ ప్రాంగణం బతుకమ్మ వేడుకలకు సిద్ధమైంది. కాగా బతుకమ్మ వేడుకల ప్రాంగణాన్ని విద్యుత్ ధీపాలతో ముస్తాబు చేయడం జరిగింది.

**చింతలపాలెం ః** మండల కేంద్రంలోని ఉషోదయ విద్యాలయంలో శనివారం



బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ బతుకమ్మ పాటలతో అలరించారు. ఈ సందర్భంగా విద్యాలయ కరస్పాండెంట్ చింతిరాల ఏడుకొండలు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిభింబిస్తుందన్నారు. విద్యార్థులు ఇలాంటి సాంప్రదాయ పండుగల్లో పాల్గొని సంస్కృతిని ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**గుండాల ః** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు మండల కేంద్రంలోని



ఫాదర్ ప్రాన్సిస్ మెమోరియల్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఫంక్షన్‌హాల్‌లో బతుకమ్మ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు బతుకమ్మలను రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆడిపాడారు. న్యాయ నిర్ధేతలు ఆవుల సురేందర్, పులి నరసయ్య, సిరిపురం దశరథ,చంద్రయ్యలు అందమైన బతుకమ్మలను పేర్చిన వారిని గుర్తించి ప్రథమ బహుమతి దొందరబోయిన అనూస, ద్వితీయ అనపర్తి సంధ్య, తృతీయ బహుమతి బంగారు రాణిలు గెలుచుకోగా వారికి న్యాయనిర్ణేతలు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎలగందుల వీరస్వామి, ప్రిన్సిపల్ మావి, వినోద్, ఉపాధ్యాయులు రజిత, భాగ్య, జుబేదా పాల్గొన్నారు.

**మునగాల :** దసరా ఉత్సవాల సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని సాయి



గాయత్రి విద్యాలయలో బతుకమ్మలను తయారుచేసి వాటిని పాఠశాల ఆవరణలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తోచిన విధంగా పూలను తీసుకొచ్చి బతుకమ్మలనుపేర్చి వాటిని అందంగా అలంకరించి బతుకమ్మ ఆడారు వారితో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, యాజమాన్యం కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ అరవపల్లి శంకర్, చైర్మన్ ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు పాఠశాల ఉపాధ్యాయ బృందం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వారు కూడా విద్యార్థిని విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ పట్టణంలో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..





బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ శనివారం 'ఎంగిలి పూల బతుకమ్మ వేడుకను' అభ్యాస్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు అభ్యాస్ స్కూల్ డైరెక్టర్ వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను చిన్నారులు అందంగా అలంకరించారు. 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ, 'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో చిన్నారులు హోరెత్తించారు. దుర్గాదేవి నవరాత్రులు విశిష్టతను తెలిపే విధంగా చిన్నారులు అమ్మవార్ల వేషధారణలతో చక్కటి ప్రదర్శన చేశారు. అనంతరం చిన్నారులను వంగాల నిరంజన్ రెడ్డి పుష్ప లత అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫర్హీన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు నందు గల శ్రీ సాయి టెక్నో స్కూల్, చైతన్య నగర్ నందు గల సెంటజన్స్ హైస్కూల్, శిష్యా స్కూల్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బతుకమ్మకి పూజలు చేసి చిన్నారులతో కలసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ మన ఇంటి ఆడపడుతూ అందరూ కలిసి ఆడిపాడే ఈ పండుగను మన సాంప్రదాయాలను పిల్లలకు అర్థం అయ్యే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన స్కూల్స్ యాజమాన్యాలను అభినందించారు. అలాగే అందరికీ బతుకమ్మ మరియు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు.. తొమ్మిది రోజులు నిర్వహించే బతుకమ్మ వేడుకలను ప్రతిఒక్కరు వైభవంగా నిర్వహించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



**చిట్యాల :** తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మను చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో



ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ పూల జాతరలో విద్యార్థినులు వివిధ రకాల తెలంగాణ సాంప్రదాయ దుస్తులతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మాత్రమే ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ ప్రాంతంలోని లభించే పూలను తీసుకువచ్చి 9 రోజులపాటు ఘనంగా ఆడపడుచులు బతుకమ్మ ఆటను ఆడుతారని అన్నారు ఈ పూల జాతరను సంస్కృతి చోళ రాజు బట్టు నరసింహ కాలం నుండి ఈ సాంప్రదాయం కొనసాగుతుందని, అంతేకాకుండా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులు భవిష్యత్తు తరాలకు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** తొమ్మిది రోజులపాటు ప్రకృతిని పూజించే పూల పండగ తెలంగాణ



లోనే అతిపెద్ద పండగ బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని ముందస్తుగా మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు బతుకమ్మలను పేర్చి ఆనందంతో పాటలు పాడారు. రంగురంగుల పువ్వులను పేర్చి సాంప్రదాయ దుస్తువులో ఉపాధ్యాయులు తెలంగాణ ఆచార సాంప్రదాయాలను ప్రమోట్ చేస్తున్నట్లు సరికొత్త వాతావరణన్ని క్రియేట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రూప్ సింగ్, కృష్ణారెడ్డి మాస. బాలరాజు, సిరాజ్, నీలిమ రేణుక, భాగ్యలష్మి, సుమన, లలిత, పుష్పలత, రమాదేవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

**చండూరు :** స్థానిక మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం



రోజు బతుకమ్మ సంబరాలు విజయదశమి సందర్భంగా బతుకమ్మను ఏర్పాటు చేయడం జరిగింది పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన ఆధ్వర్యంలో బతుకమ్మ గురించి వివరించడం జరిగింది. అంతేకాకుండా చిన్నారులు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటేటట్టుగా విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం ముఖ్యపాత్రలో ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పన బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

**సన్ షైన్ పాఠశాలలో**



**చండూర్ :** స్థానిక సంక్షేమ పాఠశాలలో ఈరోజు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులు అందరూ కలిసి సేకరించిన రకాల పువ్వులతో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ ఆధ్వర్యంలో అత్యంత అద్భుతంగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కోడి వెంకన్న గారు మాట్లాడుతూ తొమ్మిది రోజులు 9 రకాల నైవేద్యాలతో బతుకమ్మలను రకరకాల పువ్వులతో పేర్చి బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులు నిర్వహిస్తారని మరియు వాటి యొక్క ప్రాముఖ్యతలను వివరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినులు నృత్య ప్రదర్శన ద్వారా అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, వినయ్, లతీఫ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఈ నెల 23న లేబర్ ఆఫీసుల ఆఫీస్ ముందు ధర్నా

## - పెండింగ్ క్లైమ్‌లను పరిష్కరించాలి

## - నిర్మాణ రంగ సంక్షేమ బోర్డు రక్షణకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

## - రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు

నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : కార్మికులు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రక్షణకై ఈ నెల 23న లేబర్ కార్యాలయాల ముందు ధర్నాలను చేపట్టాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.కోటమరాజులు పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు పదవ జిల్లా మహాసభలు పెద్ద బండ ఎఫ్సీఐ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ మహాసభలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను మార్పు చేసి నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపించారు. 1996 కేంద్ర నిర్మాణరంగ సంక్షేమ చట్టం ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2009 భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పడిందని, దీని ద్వారా 9 రకాల సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. అడ్డా ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, అడ్డా మీదికి పనికొచ్చిన వారికి పేరు నమోదు చేసుకొని పనిలేని రోజుల్లో సంక్షేమ బోర్డు ద్వారా సగం కూలి చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు తొమ్మిది వేల రూపాయల కనీస పెన్షన్ ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన విధంగా నిర్మాణ కార్మికులకు బైకులు ఇవ్వాలని, ఇండ్లు లేని కార్మికులకు ఇంటి నిర్మాణానికి రు.10 లక్షలు సంక్షేమ బోర్డు ద్వారా సాంక్షన్ ఇవ్వాలని కోరారు. నిర్మాణ రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడేది సిఐటియు మాత్రమేనని పేర్కొన్నారు.ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకంతో పాటు, ఇంటి యజమానుల ద్వారా నష్ట పరిహారం ఆ కుటుంబాలకు కల్పించి ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. నిర్మాణరంగ కార్మికులు తమ రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాటమే తప్ప మరో మార్గం లేదని అన్నారు. అక్టోబర్ 8,9 తేదీలలో భద్రాచలంలో జరిగే రాష్ట్ర మహాసభల్లో పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని చెప్పారు. సంక్షేమ బోర్డు స్కీం లన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా, సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, కార్మికులందరికీ హెల్త్ కార్డులు, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులు గుర్తింపు లేని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లు తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెం12 సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. అక్రమంగా 346 కోట్లు దారి మళ్లించిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ బోర్డు పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే నిధులు విడుదల చేయాలని, నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.సంక్షేమ బోర్డు అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించాలని, 2009 నుండి బోర్డులో రెన్యూవల్ కానీ కార్డులకు యుద్ధ పాతిపదికన రెన్యువల్ చేయించాలని, కార్మిక శాఖలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఈ మహాసభలకు జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు బైరం దయానంద్, జ్యోతి అధ్యక్షు వర్గంగా వ్యవహరించారు.ఈ మహాసభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎండి సలీం, సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య,ఏర్పుల యాదయ్య, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా మండల నాయకులు అవుట రవీందర్, పోలేసత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, శంకర్, సాగర్ల మల్లయ్య, సలివొజు సైదాచారి, నాగరాజు అద్దంకి నరసింహ, లింగస్వామి, ఎల్లయ్య, వెంకట్ రెడ్డి,పాక లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 33కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌ను శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జయవీర్



తిరుమలగిరి సాగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని నాయకుని తండాలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం సబ్ స్టేషన్ పనులు చేయకుండా కాల యాపన చేశారని, విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్న, గిరిజనుల దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ దేననిన్నారు. గిరిజనులకు భూసమస్యలపై పైలేట్ ప్రాజెక్ట్‌లో భాగంగా అతి త్వరలో పెద్ద మీటింగ్ ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నూతన పట్టా పాసు పుస్తకాలు అందజేయబోతున్నామని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు క్రింద నాయకుని తండా నుండి సపావత్ తండా, జమ్మన కోట నుండి పైలాన్, గోడుమడక నుండి తుని కి నూతల, రంగుండ్ల-లక్ష్మిపురం వరకు లింక్ రోడ్లు నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీ భగవాన్‌నాయక్, నియోజకవర్గ యువజన నాయకులు మేరావత్ మునినాయక్, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలునాయక్, శ్రీను, విద్యుత్ అధికారులు డిఇ శ్రీనివాస్ చారి, ఏడి దీప్తి, తిరుపతయ్య, నాగేశ్వర్ రావు, ఏఇ వెంకట్ రెడ్డి, లైన్ మేన్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నుండి వచ్చిన ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన బాలుడు కుక్కడపు నాగేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు చనిపోవడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే పద్మావతి ఉత్తంరెడ్డి సహకారంతో ప్రభుత్వ నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల చెక్కును శనివారం రాత్రి క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్య నారాయణ, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మాటి వరప్రసాద్ రెడ్డి, కోదాడ కాంగ్రెస్ నాయకులు సుందర వెంకటేశ్వర్లు, తూమాటి నాగిరెడ్డి, గ్రామ పెద్దలు కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుఇర్ల సీతారామి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు. బండి చినకోటయ్య, దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, మాజీ దేవాలయ చైర్మన్ ఇర్ల నారపరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కాసాని సత్యం, కుక్కడపు తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెంచికల్ దిన్నె నూతన పిఎసిఎస్ చైర్మన్‌గా సిద్ధపంగ శ్రీను

## పెంచికల్ దిన్నె పిఎసిఎస్ చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్ సస్పెండ్

## నూతన చైర్మన్‌గా సిద్ధపంగ శ్రీను

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార సంఘం అధికారి పద్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్ శ్రీకాంత్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ సంఘానికి సంబంధించిన నగదు మొత్తాలను సొంతానికి వాడుకుంటూ చెల్లించక పోవడంతో పాటు జిల్లా అధికారుల నోటీసులకు సైతం స్పందించకపోవడంతో సస్పెన్షన్ వేటుకు గురైనట్లు ఆ సంఘం సీఈవో వెంకన్న తెలిపారు. ఆయనతో పాటు మరో డైరెక్టర్ వల్లంశెట్ల నారాయణ డిఫాల్టర్ గా తేలడంతో ఆయనను కూడా సస్పెండ్ చేసినట్లు వివరించారు. సస్పెండ్‌కు గురైన శ్రీకాంత్ స్థానంలో వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న సిద్ధపంగ శ్రీనుకు చైర్మెన్‌గా బాధ్యతలు అప్పగించారు.

# నిరక్షరాస్యులను అక్షరాసులుగా చేసే ఒక బృహత్కర కార్యక్రమమే ఉల్లాస్

## – విలేజి రిసోర్స్ పర్సన్ గేర నరసింహ

## – పలివెలలో నవభారత్ సాక్షరత కార్యక్రమం

మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరక్షరాశులను అక్షరాసులుగా చేసే ఒక బృహత్కర కార్యక్రమమే ఉల్లాస్ కార్యక్రమం అని విలేజి రిసోర్స్ పర్సన్ గేర నరసింహ అన్నారు. శనివారం మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామంలో ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసుల తో కలిసి ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరూ జీవితాంతం నేర్చుకోవాలి అనే దృక్పథంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశ పెట్టిన ఉల్లాస కార్యక్రమంపై విలేజ్ టీచర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1951లో మన దేశ అక్షరాస్యత శాతం 18 ఉన్నదని, 2010లో 74 శాతం అయ్యిందని మహిళల అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్నదని (60, 40 శాతం నిధులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా 38 శాతం నిరక్షరాస్యులు ఉన్నారని, 15 సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించి అక్షరాసులుగా చేయాలని ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలిపారు. పలివెల గ్రామంలో 388 మంది గుర్తించామని 16 మంది విలేజ్ టీచర్స్ నియమించడం జరిగిందన్నారు. వారు ఆయా సెంటర్లలో కేంద్రాలు నడిపించి అక్షరాసులను చేయాలని కోరారు. అక్షర వికాసం పుస్తకాలను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ విద్యా కమిటీ చైర్మన్ పూల వెంకన్న, రాజు, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, వీఆర్టీ శారద, వి.ఓ.ఎలు గుర్రం భాగ్యలక్ష్మి గోస్కొండ సంతోష, ఉపాధ్యాయులు లింగమ్మ, అంజిల, సావిత్రమ్మ, ప్రియాంక పాల్గొన్నారు.

# అంగన్‌వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : ఇబ్రహీం పేట గ్రామపంచాయతీ పరిధిలోని అలీనగర్లో సుమారు 6 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని శనివారం సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్, కుందూరు రాజేందర్ రెడ్డి, గౌని రాజా రమేష్, వెంపటి శ్రీనివాస్, మహమ్మద్ అక్బర్, లింగాల ప్రభాకర్, సిడిపిఓ ఉదయశ్రీ, సూపర్వైజర్లు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఎఫెక్ట్.!

## స్పందించిన జిల్లా డిపో మేనేజర్..!

### బస్టాప్ రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని ఆదేశాలు





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : "చినుకు పడితే చిత్తడి చిత్తడి" "గుంతలుగా మర్రిగూడ బస్టాండ్" "వర్షపు నీటి నిల్వతో చిత్తడిగా మర్రిగూడ బస్టాండ్" అనే వరుస కథనాలు సూర్య దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. స్పందించిన జిల్లా డిపో మేనేజర్ శ్రీనాథ్ మర్రిగూడ బస్ స్టాండ్ ఆవరణంలో తక్షణమే మరమ్మత్తు చర్యలు చేపట్టాలని ఆర్టీసీ ఏఈ అశోక్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. శనివారం బస్టాండ్ ఆవరణంలో జెసిబితో మట్టి తొవ్వించి కంకరతో తాత్కాలిక పటిష్ట మరమ్మతును ఆర్టీసీ అధికారులు చేశారు. అనంతరం సూర్య విలేకరితో చరవాణి ద్వారా మాట్లాడిన నల్గొండ డిపో మేనేజర్ శాశ్వత కాంక్రీట్ రోడ్డు కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని అనుమతి రాగానే టెండర్ వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ చర్యలతో ప్రస్తుతం ప్రయాణికులకు తాత్కాలిక ఊరట లభించిందని చెప్పొచ్చు. ఏదేమైనా మర్రిగూడ బస్టాండ్ ఆవరణంలో శాశ్వత కాంక్రీట్ రోడ్డు వేసినప్పుడే సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని ప్రయాణికులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న పరిస్థితి.

## రాజకీయాల్లో మహిళలు కీలకపాత్ర పోషించాలి

గరిడేపల్లి,మేజర్ న్యూస్ః రాజకీయాల్లో మహిళలు కీలక పాత్ర పోషించాలని మాజీ జడ్పిటిసి, ఎంపిపి పెండెం శ్రీనివాస్‌గౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ అధ్యక్షురాలు రజిత ఆధ్వర్యంలో జరిగిన మండల మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడినటువంటి కమిటీ సభ్యులకు ప్రత్యేకమైన అభిందనలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఆర్థిక స్వావలంబన కోసం అందిస్తున్నటువంటి పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లి గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను వివరించాలని కోరారు. రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేదప్రజల కోసం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం భారతదేశానికి ఆదర్శంగా ఉందని తెలిపారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాలయాల ఏర్పాటులో కేడా మంత్రి ఉత్తమ్ కృషి అభినందనీయమన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు పెద్ద ఎత్తున గెలవాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ ఎంపిపి పైడిమర్రి రంగనాథ్ పాల్గొన్నారు.




## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి



మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః ప్రతి రైతు ఒక అరెకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య కోరారు.శనివారం మండల కేంద్రంతో పాటు మంగలీకుంటతండా, కందిబండ, ఎర్రగట్టు తండా గ్రామాలలో స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయంపై రైతు చైతన్యయాత్రలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వరిసాగులో అనేక మార్పులు వచ్చాయి అన్నారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయంతో నేల పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని, పంట మన ఆరోగ్యమన్నారు. రైతులకు సహజసిద్ధ పద్దతులతో చీడపీడల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రకృతి రైతు సోమిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## శంభులింగేశరస్వామి దేవాలయంలో మాసకళ్యాణోత్సవము



మేళ్లచెర్వు,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీఇష్ట కామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగే శ్వరస్వామి దేవాలయంలో శనివారం మాసకళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వామివారికి మహాన్యాసరుద్రాభిషేకం వంటి పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో నాగేళ్ల శంబిరెడ్డి, శాగంరెడ్డి శంభిరెడ్డి, కమతం శ్రీనివాసరావు, అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, దనుంజయశర్మ, భానుప్రకాష్‌శర్మ, ఆలయ సిబ్బంది కొండారెడ్డి, నర్సింహారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణల అమలు వ్యవసాయ రైతుల అభివృద్ధికి వరం

### – కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మునగాల అమరేందర్ రెడ్డి



చౌటుప్పల్, మేజర్ న్యూస్ ః జీఎస్టీ సంస్కరణల అమలులో వ్యవసాయ రైతుల అభివృద్ధికి వరంగా మారిందని చౌటుప్పల్ భాజపా కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మునగాల అమరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. జీఎస్టీ ధరల సడలింపుతో దేశ వ్యాప్తంగా రైతులు, పాడి పరిశ్రమల కార్మికులు పశుపోషకులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారతప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక శాఖమంత్రి నిర్మల సీతారామన్ కు కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ యంత్రాలు, సౌరశక్తి పరికరాలు జీఎస్టీ తగ్గించడం వల్ల సాగు ఖర్చులు తగ్గి రైతులకు లాభాలు పెరుగుతాయని అన్నారు. రసాయన ఎరువుల నుంచి సేంద్రీయ ఎరువల వైపు మొగ్గు చూపేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నాట్లు తెలిపారు. పశుసంవర్ధకం, తేనెటీగల పెంపకం, మత్స్య సంపద వ్యవసాయ అటవి వ్యవస్థ కోళ్ళ పెంపకం స్పష్టమైన లాభాలు అందుతాయని అన్నారు. వాణిజ్య సురుకు రవాణ వ్యవహారాలపై పన్ను తగ్గడంతో వ్యవసాయ ఉత్పత్తుల రవాణ ఖర్చు తగ్గి ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు.

## పెన్షన్‌లు పెంచాలని ధర్నా



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని బొమ్మలరామారం మండల ఎమ్మార్పీయస్ అధ్యక్షుడు మైలారం జంగయ్య అన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు పెన్షన్ దారులతో ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వికలాంగులకు 4 నుండి 6వేల రూపాయలు, వృద్ధులు , వితంతులు, గీత కార్మికులకు 2 వేలనుండి 4 వేల రూపాయలను అన్నారు. మండలంలో మాచన్‌పల్లి,మైసిరెడ్డిపల్లి, మల్యాల, పెద్దపర్వతాపురం, తిరుమలగిరిలో ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పియస్ నాయకులు ఊట్ల రమేష్, మైలారం నర్సింహ, ఊట్ల రాజు,స్వామి, మహేష్, వెంకటేష్ , పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## భర్త ఇంటి ముందు భార్య ధర్నా

### పోలీసుల రంగప్రవేశంతో పరిష్కారం




తుంగతుర్తి మేజర్ న్యూస్ ః తుంగతుర్తి మండల కేంద్రంలోని బిసి కాలనీలో మట్టిపెల్లి మధు తండ్రి నరసయ్య ఇంటి ముందు మట్టిపెల్లి మధు భార్య అనురాధ తనను తన ఇద్దరు పిల్లలను పోషించాలని గత శుక్రవారం మధ్యాహ్నం నుండి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా మట్టిపెల్లి మధు భార్య అనురాధ విలేకర్ల సమక్షంలో మాట్లాడుతూ మా పుట్టిన ఊరు కరివిరాల కొత్తగూడెం, నా యొక్క తల్లి పేరు సుజాత, తండ్రి పేరు కుశలవులు. మండల కేంద్రానికి చెందిన మట్టిపెల్లి నరసయ్య కుమారుడగు మట్టిపెల్లి మధుతో నా యొక్క వివాహం 2012లో జరిగింది. తదనంతరం మాకు ఇద్దరు కుమార్తెలు జన్మించారు. గత నాలుగు సంవత్సరాల నుండి నా భర్త నన్ను తిట్టడం కొట్టడం జరుగుతుంది. అందువలన తట్టుకోలేక నా తల్లి గారింటికి పోవాల్సి వచ్చింది. కానీ నా జీవితం నా ఇద్దరి ఆడపిల్లల భవిష్యత్తు జీవితం ప్రశ్నార్థకంగా మారింది. అందువలన నా భర్త ఎంత కొట్టిన భర్త వద్దనే ఉండి బ్రతికేందుకు నిర్ణయించుకోని అత్తగారింటికి వస్తే ఇంట్లోకి రాకుండా ఇంటి బయట గేటు వద్దనే నన్ను నా పిల్లలని ఉంచినాడు. రాత్రి సమయంలో బయటనే పడుకున్నాము. విషయం తెలుసుకున్న పోలీసులు, సిపిఎం పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు రంగ ప్రవేశం చేసి తల్లి పిల్లలను ఇంటిలోకి పంపించడంతో సమస్య సుఖాంతమైంది.